RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 51 | మార్చి 09 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 51 | March 09 Monday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


## రైతాంగ సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పని

2

## లెబనాన్, ఇరాన్‌లపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్



2

# రెండు కొత్త కారిడార్ల ప్రారంభం

## పాల్గొన్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ జన సంఘర్షణ**

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఢిల్లీ మెట్రోలో రెండు కొత్త కారిడార్లను ప్రారంభించారు. వీటిలో దేశంలోని తొలి రింగ్ మెట్రో కూడా ఉంది. మజ్లిస్ పార్క్-మౌజ్‌పూర్ బాబర్‌పూర్ (పింక్ లైన్) కారిడార్ సుమారు 12.3 కిలోమీటర్ల పొడవు కలిగి ఉండగా, దీపాలి చౌక్-మజ్లిస్ పార్క్ (మజెంటా లైన్) కారిడార్ సుమారు 9.9 కిలోమీటర్ల మేర విస్తరించింది. మజ్లిస్ పార్క్ - మౌజ్ పూర్ - బాబర్ పూర్ కారిడార్.. మజ్లిస్ పార్క్-మౌజ్‌పూర్-బాబర్‌పూర్ కారిడార్‌లో 8 ఎలివేటెడ్ స్టేషన్లు ఉన్నాయి. ఇది ఇప్పటికే నడుస్తున్న మజ్లిస్ పార్క్-శివ్ విహార్ పింక్ లైన్‌లో భాగంగా ఉంటుంది. ఈ కొత్త భాగం జోడించడంతో పింక్ లైన్ మొత్తం పొడవు సుమారు 71.56 కిలోమీటర్లకు చేరుకుంది. దీంతో ఇది దేశంలో పూర్తిగా పనిచేసే తొలి రింగ్ మెట్రోగా నిలిచింది. ఈ కారిడార్‌లోని

➤ మిగతా 2వ పేజిలో..

## మూసీ బ్యూటిఫికేషన్ పై

# వెనక్కి తగ్గం

## మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జన సంఘర్షణ :**

మూసీ బ్యూటిఫికేషన్ పై వెనక్కి తగ్గేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జర్నలిస్టులకు ఫ్యూచర్ సిటీలో స్పెషల్ కాలనీని రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కాలుష్య నియంత్రణే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రధాన మెట్రోపాలిటన్ సిటీలు ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులు సమీప భవిష్యత్తులో హైదరాబాద్‌కు తలెత్తకుండా నివారించడంతో పాటు ఈ నగరాన్ని ప్రపంచంలోనే మేటి నగరాలతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. కాలుష్య నియంత్రణలో భాగంగా హైదరాబాద్‌లో డీజిల్‌తో తిరిగే ఆర్టీసీ బస్సులను 2026 డిసెంబర్ 9 నాటికి తొలగించి, వంద శాతం ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతిరావు పూలే భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా జర్నలిస్టులను ముఖ్యమంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రపతి, ప్రధాని, లోక్ సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులుగా దేశంలో అన్ని పదవులను మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని అన్నారు. ఉక్కు మహిళా సోనియా




స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

➤ మిగతా 2వ పేజిలో..

## స్పేస్ సైన్స్‌లో అంతర్జాతీయ

# సహకారం




**న్యూఢిల్లీ జన సంఘర్షణ**

స్పేస్ సైన్స్‌లో అంతర్జాతీయ సహకారం మరింత బలపడుతోంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ , యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ కీలక ఒప్పందంపై సంతకాలు చేశాయి. భూమి పరిశీలన మిషన్లకు సంబంధించిన డేటా పరిశోధన, శాస్త్రీయ అధ్యయనాల్లో పరస్పర సహకారం పెంచుకోవడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. ఈ ఒప్పందం ప్రకారం.. ఉపగ్రహాల ద్వారా సేకరించే భూమి సంబంధిత డేటాను కాలిబ్రేషన్, వాలిడేషన్ ప్రక్రియల ద్వారా సంయుక్తంగా విశ్లేషించనున్నారు. భూమి పరిశీలనకు సంబంధించిన శాస్త్రీయ అధ్యయనాలు, పరిశోధనల్లో రెండుసంస్థలు కలిసి పని చేస్తాయి. ఈ ఒప్పందంపై ఇటీవల వర్చువల్ విధానంలో సంతకాలు జరిగాయి. కార్యక్రమానికి ఇస్రో శాస్త్రీయ కార్యదర్శి ఎం గణేశ్

➤ మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్‌లో అంతర్జాతీయ

# మహిళల హాకీ వరల్డ్ కప్

**హైదరాబాద్ జన సంఘర్షణ**

: భాగ్యనగరం మరో అంతర్జాతీయ క్రీడా వేదికకు సాక్ష్యంగా నిలిచింది. గచ్చిబౌలి హాకీ స్టేడియంలో 'మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ 2026' పోరు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ హాకీ సమాఖ్య, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్‌లో ఎనిమిది దేశాల జట్లు పోటీపడుతున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో క్రీడా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ

➤ మిగతా 2వ పేజిలో..



# మూసీ బ్యూటిఫికేషన్ పై వెనక్కి తగ్గం

మొదటిపేజీ తరువాయి.. ఏర్పడిందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు తగిన గౌరవం తెలంగాణలో మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ ఏ అవకాశం వచ్చిన మహిళా అధికారులకు అవకాశమిస్తున్నామని వివరించారు. హైదరాబాద్ లాంటి కీలక జిల్లాకు కలెక్టర్‌గా మహిళ ఉన్నారని, ఎస్ఐబీ చీఫ్‌గా మహిళా అధికారి నేతృత్వంలో 700 మంది మవోయిస్టులు సరెండర్ అయ్యారని వివరించారు. అవకాశం ఇచ్చినప్పుడు వాళ్ల సమర్థత బయటకు వస్తుందన్న ఆయన.. తమ ప్రభుత్వం అవకాశం ఇస్తుందని, దానిని సద్వినియోగం చేసుకున్న వాళ్లు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా 1000 బస్సులకు యజమానులను చేశామని, స్వయం సహాయక సంఘాల మహిళలను 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల యజమానులను చేశామని పేర్కొన్నారు. మహిళల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి అండగా ఉండటం కోసం హైటెక్ సిటీ పక్కనే 1000 కోట్ల విలువైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.

హైదరాబాద్‌ను కాపాడుకోవడానికి, అంతర్జాతీయ నగరంగా రాణించడానికి, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వానికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్‌ను తీర్చిదిద్దారని మరోసారి ఉద్ఘాటించిన రేవంత్.. దానిని సౌత్ కొరియా, న్యూయార్క్, టోక్యోలతో పోటీపడేలా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వాయు నాణ్యత (ూాు×) ఇప్పటికే ఆరెంజ్ కేటగిరీలోకి చేరింది. మరింత ప్రమాదకంగా జీవించడానికి వీలులేని పరిస్థితులు తెచ్చుకోవద్దని అభిప్రాయపడ్డారు.

ఇతర నదుల ప్రక్షాళన మాదిరిగానే మూసీనదీ ప్రక్షాళన

హైదరాబాద్‌లో చెత్త పేరుకుపోతోందని, దోమలు పెరిగాయని, మూసీలో కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టకుండా ఉండడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. నదుల్లో కాలుష్య నివారణకు ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, యూపీలో గంగా నది ప్రక్షాళన, గుజరాత్‌లో సబర్మతీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులు చేపట్టినట్టే, మూసీ రివర్ ఫ్రంట్ (వీబంఱ =అజవతీ ఖీతీశీత్) ప్రాజెక్టు ఎందుకు చేపట్టొద్దని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాల మేరకు మూసీ నదికి సంబంధించి బఫర్ జోన్ విషయంలో 2012లో నిబంధనలు రూపొందించారని గుర్తు చేశారు. ఈ మేరకు మూసీ నది వెంట నాలా అయితే 10 మీటర్లు, నదికి 50 మీటర్ల బఫర్ జోన్ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని చెప్పారు. మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమంలో నిర్వాసితులకు ప్రభుత్వం సరైన సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రాజెక్టును అడ్డుకోకూడదని కోరారు.

గాంధీ సరోవర్ ప్రాజెక్టుపై వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది

గాంధీ సరోవర్ ప్రాజెక్టు (+ఖఅస్త్రఱ ూఖతీశీఝతీ ాతీశీయవష్) వద్ద ఒక అపార్ట్‌మెంట్‌పై ఈ మధ్య పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని రేవంత్ గుర్తు చేశారు. , ఏడు ఎకరాల ప్రాంతంలో ఉన్న అపార్ట్‌మెంట్‌కు అంతే స్థలమిచ్చి, కొత్తగా నిర్మాణానికి అయ్యే ఖర్చును బ్యాంకులో డిపాజిట్ చేస్తామని చెప్పామన్నారు. నష్టపరిహారం తీసుకుని వేరే ప్రాంతంలో కట్టుకుంటామన్నా ఇబ్బంది లేదని ప్రభుత్వం పలు ప్రత్యామ్నాయాలను సూచించిందని వివరించారు. మూసీ రివర్ ఫ్రంట్ ఫేజ్ -- 1లో గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 5 వేల కోట్లు, 10 వేల కోట్లు వెచ్చిస్తున్నారంటూ చిలువలు పలువలు చేసి ప్రచారం చేస్తున్నారని, గాంధీ విగ్రహం కోసం దాదాపు 70 కోట్లు, విజ్ఞాన కేంద్రం, ఆ ప్రాంత అభివృద్ధి మొత్తంగా 200 కోట్లు మాత్రమే ఖర్చవుతుందని తెలిపారు. ఈ వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని, అందుకే ప్రాజెక్టు సమగ్ర ప్రణాళికపై ఈ నెల 13న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వబోతున్నామని ప్రకటించారు.

కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు

కాలుష్య నివారణలో భాగంగా 2026 డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్‌లో ఆర్టీసీ ద్వారా వంద శాతం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెడుతామని రేవంత్ తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీలో 2800 బస్సులు డీజిల్‌తో నడుస్తున్నాయని, వాటి స్థానంలో 500 ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టామని చెప్పారు. డీజిల్ వాహనాలను ఓఆర్ఆర్ అవతలి ప్రాంతానికి తరలించి వాటి స్థానంలో డిసెంబర్ నాటికి నూరుశాతం ఈవీ బస్సులను ప్రవేశపెడుతామని పేర్కొన్నారు. ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈవీ వాహనాలకు జీరో పన్ను పాలసీ తెచ్చామని గుర్తు చేశారు. త్వరలో కాలేజీ విద్యార్థినులకు ఈవీ స్కూటీలు అందించబోతున్నామని ప్రకటించారు. నగరంలో రెండు లక్షల ఆటోలున్నాయని, వాటిని రెట్రోఫిటింగ్ కింద ఈవీలుగా మార్చాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తున్నాం. నగరంలో కాలుష్య కారక రెడ్, ఆరెంజ్ కేటగిరీలోని పరిశ్రమలను నగరం అవతలి వైపునకు తరలిస్తున్నామని పేర్కొన్నారు.

2047 నాటికి దేశ జీడీపీలో పది శాతం తెలంగాణ నుంచి అందించాలి

దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ జీడీపీలో 5 శాతం మేరకు దోహదపడుతున్న నేపథ్యంలో 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యాలను నిర్దేశించామని రేవంత్ చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచి అందించాలని ఆకాంక్షించారు. ఈ లక్ష్యసాధనలో మహిళలు సంపూర్ణంగా సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా ఎదిగిన కారణంగానే కొన్ని దేశాలు ఆర్థికంగా బలమైన దేశాలుగా నిలబడ్డాయని అన్నారు. సమాజంలో మహిళల పట్ల కొనసాగుతున్న వివక్షకు ముగింపు పలకాలంటే మహిళల శక్తిని గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలని అభిప్రాయపడ్డారు. మహిళల శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదన్న ఆయన... కష్టపడే వారికి గుర్తింపునివ్వాల్సిన బాధ్యత అందరిపైనా,

## స్పేస్ సైన్స్‌లో అంతర్జాతీయ సహకారం

**మొదటిపేజీ తరువాయి..** పిల్లై, ఈఎస్ఏ ఎర్త్ అబ్జర్వేషన్ డైరెక్టర్ సైమొనెట్టా చెలి పాల్గొన్నారు. 1978 నుంచే భాగస్వామ్యం భారత్, యూరప్ అంతరిక్ష సంస్థల మధ్య సహకారం కొత్తది కాదు. ఇస్రో--ఈఎస్ఏ భాగస్వామ్యం మొదటిసారిగా 1978లోనే ప్రారంభమైంది. అనంతరం 2002లో ఆ సహకారాన్ని పునరుద్ధరించారు. తాజా ఒప్పందం ద్వారా భవిష్యత్తు అంతరిక్ష మిషన్లలో డేటా పంచుకోవడం, శాస్త్రీయ పరిశోధనల బలోపేతం బలోపేతం చేయడం వంటి అంశాలకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ భాగస్వామ్యం ఈసా చేపట్టనున్న ఫ్లెక్స్ మిషన్‌కు ప్రత్యేకంగా ఉపయోగపడనుంది. ఈ మిషన్ ద్వారా భూమిపై ఉన్న మొక్కలు విడుదల చేసే ఫ్లోరోసెన్స్ సంకేతాలను కొలుస్తారు. ఈ సమాచారం ఆధారంగా మొక్కలు ఎంత సమర్థవంతంగా ఫోటోసింథసిస్ ప్రక్రియను నిర్వహిస్తున్నాయో శాస్త్రవేత్తలు అంచనా వేయనున్నారు. అలాగే, భూమిపై మొక్కల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అర్థం చేసుకోవడం, వ్యవసాయం, పర్యావరణ పరిశీలనను మెరుగుపరచడం, కార్బన్ చక్రంపై మరింత స్పష్టమైన అధ్యయనం చేయడం తదితర అంశాల్లో కీలక సమాచారం లభించనుంది.

సాంకేతిక సహకారం

ఈ ఒప్పందం కింద ఇస్రో, ఈసా పలు సాంకేతిక రంగాల్లో కలిసి పనిచేయనున్నాయి. ఉపగ్రహ డేటా కాలిబ్రేషన్, వాలిడేషన్ ప్రక్రియలను సంయుక్తంగా నిర్వహించనున్నారు. భూమి పరిశీలనకు సంబంధించిన శాస్త్రీయ పరిశోధనల్లో భాగస్వామ్యం వహిస్తారు. అదనంగా గ్రౌండ్ స్టేషన్లు, ట్రాకింగ్ నెట్‌వర్క్‌లకు పరస్పర మద్దతు ఉంటుంది. డేటా విశ్లేషణ, మిషన్ సపోర్ట్ వంటి అంశాల్లో సహకారం పెరగడం ద్వారా అంతరిక్ష డేటా ఖచ్చితత్వం, మరింత మెరుగుపడనుంది. భారత్, యూరప్ అంతరిక్ష సంస్థలు గతంలో కూడా పలు మిషన్లలో కలిసి పనిచేశాయి. చంద్రయాన్, ఆదిత్య ఎల్--1 వంటి భారత అంతరిక్ష మిషన్లకు ఈసా గ్రౌండ్ స్టేషన్, ట్రాకింగ్ సపోర్ట్ అందించింది. మరోవైపు ఇస్రో కూడా తన డీప్ స్పేస్ యాంటెన్నా సదుపాయాల ద్వారా అనేక అంతర్జాతీయ అంతరిక్ష మిషన్లకు సాంకేతిక సహాయం అందించింది.

భవిష్యత్ మిషన్లకు బలం

భవిష్యత్తులో భూమికి సంబంధించిన అనేక కీలక అంతరిక్ష మిషన్లకు ఈ భాగస్వామ్యం ముఖ్యమైన పాత్ర పోషించనుంది. అంతరిక్ష పరిశోధనను బలోపేతం చేయడమే కాకుండా వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ పరిశోధనలకు సంబంధించిన కొత్త శాస్త్రీయ సమాచారం అందించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతరిక్ష శాస్త్రంలో ప్రపంచ దేశాల మధ్య సహకారం భవిష్యత్తులో మరింత కీలకంగా మారబోతోందని భారత్--యూరప్ భాగస్వామ్యం మరోసారి స్పష్టం చేస్తోంది.

# రెండు కొత్త కారిడార్ల ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..** స్టేషన్లలో మజ్లిస్ పార్క్, బురారి, ఝరోడా మజ్రా, జగత్‌పూర్-వజీరాబాద్, సూర్ఘాట్, ననక్సర్-సోనియా విహార్, ఖజూరీ ఖాస్, భజన్‌పురా, యమునా విహార్, మౌజ్‌పూర్-బాబర్‌పూర్ ఉన్నాయి. మజ్లిస్ పార్క్-మౌజ్‌పూర్-బాబర్‌పూర్ కారిడార్‌లో యమునా నదిపై ఒక కొత్త వంతెనను నిర్మించారు. అలాగే మెట్రో లైన్‌తో పాటు రోడ్ ఫ్లైఓవర్‌ను కూడా మోసే డబుల్ డెక్కర్ వయాడక్ట్ కూడా ఇందులో భాగంగా ఉంది.

దీపాలి చౌక్-మజ్లిస్ పార్క్ కారిడార్..

దీపాలి చౌక్-మజ్లిస్ పార్క్ కారిడార్ ను రెండవ కొత్త మార్గంగా ప్రారంభించారు. ఇది బోటానికల్ గార్డెన్-కృష్ణా పార్క్ ఎక్స్‌టెన్షన్ మజెంటా లైన్‌కు ఎలివేటెడ్ పొడిగింపుగా ఉండి మొత్తం 7 స్టేషన్లను కలిగి ఉంది. ఈ విస్తరణతో మజెంటా లైన్ మొత్తం పొడవు సుమారు 49 కిలోమీటర్లకు పెరిగింది.

ఈ విభాగంలోని స్టేషన్లలో దీపాలి చౌక్, మధుబన్ చౌక్, ఉత్తర్ పిటాంపురా-ప్రశాంత్ విహార్, హైదర్‌పూర్ విలేజ్, హైదర్‌పూర్ బద్లీ మోర్, భల్స్వా, మజ్లిస్ పార్క్ ఉన్నాయి. దీపాలి చౌక్-మజ్లిస్ పార్క్ కారిడార్‌లోని కొన్ని భాగాలు సుమారు 28.36 మీటర్ల ఎత్తుకు చేరుతాయి. దీంతో ఇది ఢిల్లీ మెట్రో నెట్‌వర్క్‌లో అత్యంత ఎత్తైన ఎలివేటెడ్ సెక్షన్లలో ఒకటిగా నిలుస్తోంది.

ఢిల్లీ మెట్రోలో 3 కొత్త కారిడార్లు..

ఇక ఢిల్లీ మెట్రో విస్తరణ ప్రణాళికలో భాగంగా ఫేజ్-5 (ఎ) కింద 3 కొత్త కారిడార్లకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. వీటిలో రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్ నుంచి ఇంద్రప్రస్థ వరకు సెంట్రల్ విస్టా కారిడార్, ఎయిరోసిటీ నుంచి ఇందిరా గాంధీ డొమెస్టిక్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్-1 వరకు గోల్డెన్ లైన్ విస్తరణ, అలాగే తుగ్లకాబాద్ నుంచి కలిండి కుంజ్ వరకు మరో గోల్డెన్ లైన్ విస్తరణ ఉన్నాయి.

సుమారు 9.913 కిలోమీటర్ల పొడవు కలిగిన సెంట్రల్ విస్టా కారిడార్ భూగర్భంలో నిర్మాణం కానుంది. అధికారిక ప్రకటన ప్రకారం ఇందులో శివాజీ స్టేడియం, సెంట్రల్ సెక్రటేరియట్, ఇండియా గేట్, వార్ మెమోరియల్-హైకోర్ట్, బరోడా హౌస్, భారత్ మండపం, ఇంద్రప్రస్థ వంటి స్టేషన్లు ఉంటాయి. ఈ కారిడార్ ఢిల్లీ కేంద్ర ప్రాంతంలోని ప్రభుత్వ , సాంస్కృతిక ప్రాధాన్య స్థలాలకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుందని పేర్కొన్నారు. ఎయిరోసిటీ నుంచి టెర్మినల్-1 వరకు గోల్డెన్ లైన్ విస్తరణ 2.263 కిలోమీటర్ల భూగర్భ మార్గంగా ఉండి ఒక కొత్త స్టేషన్‌ను కలిగి ఉంటుంది. మరోవైపు తుగ్లకాబాద్ నుంచి కలిండి కుంజ్ వరకు 3.9 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం జరగనుంది. ఇందులో సరితా విహార్ డిపో, మదన్‌పూర్ ఖాదర్, కలిండి కుంజ్ వద్ద స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్ట్ అమలుతో నోయిడా నుంచి ప్రయాణించే ప్రయాణికులకు కలిండి కుంజ్ ద్వారా దక్షిణ ఢిల్లీ, విమానాశ్రయానికి మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.

## లెబనాన్, ఇరాన్‌లపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్

**మొదటిపేజీ తరువాయి..** మిడిల్ ఈస్ట్‌లో వరుసగా 9వ రోజు యుద్ధం భీకరంగా కొనసాగుతోంది. లెబనాన్ వ్యాప్తంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఈ వారం 394 మంది మరణించగా, అందులో 83 మంది చిన్నారులు ఉన్నారు. దక్షిణ లెబనాన్‌లోని లిటానీ నదికి దక్షిణాన ఉన్న నివాసితులను వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. బీరుట్ మధ్యలో ఉన్న రమాదా హోటల్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడిలో నలుగురు మరణించగా, దక్షిణ లెబనాన్‌లోని సిరే అల్ ఘర్బియాలో ఓ భవనంపై జరిగిన దాడిలో 19 మంది మృతి చెందారు.

ఇరాన్ లక్ష్యంగా ఇజ్రాయెల్-అమెరికా దాడులు

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ వారసులందరినీ అంతం చేస్తామని ఇజ్రాయెల్ సైన్యం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. టెహ్రాన్, అల్బోర్జ్‌లోని నాలుగు చమురు నిల్వ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేయడంతో నలుగురు ట్యాంకర్ డ్రైవర్లు మరణించారు. ఈ దాడుల వల్ల చమురు లీక్ అయి రోడ్లపై మంటలు నదిలా పారాయని స్థానికులు తెలిపారు. ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 11 మంది మరణించారు. ఇస్ఫహాన్ విమానాశ్రయంలో ఇరాన్‌కు చెందిన పలు ఎఫ్-14 ఫైటర్ జెట్‌లు ధ్వంసమయ్యాయని ఇజ్రాయెల్ ప్రకటించింది. తాజా దాడుల్లో సుమారు 10,000 పౌర భవనాలు దెబ్బతిన్నాయని, 200 మంది చిన్నారులు, 200 మంది మహిళలతో సహా మొత్తం 1,200 మందికి పైగా మరణించారని ఇరాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఇరాన్ ప్రతీకారం - ఆపరేషన్ ట్రూ ప్రామిస్ 4

ఇరాన్ సైతం వెనక్కి తగ్గకుండా 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్ 4'లో భాగంగా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తోంది. కువైట్‌లోని అల్-అదిరి ఎయిర్‌బేస్‌పై దాడి చేసి అమెరికా హెలికాప్టర్ మరమ్మతు కేంద్రాలను ధ్వంసం చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. టెల్ అవీవ్‌లో ఎక్స్‌ట్రీమ్ అలర్ట్ ప్రకటించగా, ఒక క్షిపణిని ఇజ్రాయెల్ అడ్డుకుంది. యూఏఈ వైపు దూసుకొచ్చిన 238 బాలిస్టిక్ క్షిపణుల్లో 221 క్షిపణులను, అలాగే 1300లకు పైగా డ్రోన్లను కూల్చివేశామని యూఏఈ అధికారులు తెలిపారు. బహ్రెయిన్‌లో ఇరాన్ డ్రోన్ దాడి వల్ల ఒక వాటర్ డీశాలినేషన్ ప్లాంట్ దెబ్బతింది.

నాయకుల స్పందనలు, అంతర్జాతీయ ప్రతిస్పందన

ఖమేనీ మరణానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తగిన మూల్యం చెల్లించుకుంటారని ఇరాన్ టాప్ కమాండర్ అలీ లారిజానీ హెచ్చరించారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ, తనకు అస్సలు పట్టింపు లేదని, ఇరాన్ మిలిటరీని, నాయకత్వాన్ని నాశనం చేస్తేనే ఈ యుద్ధం ఆగుతుందని ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళల హాకీ వరల్డ్ కప్

తొలిరోజు మ్యాచ్‌లకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పోటీలు నగరంలో నిర్వహించడం యువ క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. మ్యాచ్‌లకు సంబంధించి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్, ఎండీ డాక్టర్ ఏ సోనిబాలా దేవి కూడా పాల్గొన్నారు.

మొత్తం ఎనిమిది జట్లు రెండు పూల్‌లుగా విడిపోయి లీగ్ దశలో తలపడుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఇంగ్లాండ్--ఇటలీ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభమైంది. అనంతరం కొరియా--ఆస్ట్రియా, స్కాట్లాండ్--వేల్స్ జట్లు పోటీ పడ్డాయి. రాత్రి 7:30 గంటలకు జరిగే భారత్--ఉరుగ్వే మ్యాచ్‌పై అభిమానుల దృష్టి కేంద్రీకృతమైంది. స్వదేశీ గడ్డపై భారత మహిళల జట్టు బోణీ కొట్టాలని అభిమానులు ఆశిస్తున్నారు.


## రైతాంగ సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పని

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వ్యవసాయం, రైతాంగ సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పని చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ప్రపంచంలోనే తెలంగాణ రైతు తలెత్తుకుని నిలబడేలా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మెగా మహిళా రైతు మేళాకు ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల హాజరై ప్రసంగించారు.

# 287వ సేవాలాల్ జయంతిని బోధన్ ఎమ్మెల్యే ఘన నిర్వహణ





బోధన్: మార్చి 08 జన సంఘర్షణ

బోధన్ పట్టణంలోని ఆచన్పల్లిలో జర్నలిస్ట్ కాలనీ ముందర సేవాలాల్ 287 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సేవాలాల్ చిత్రపటానికి మాల వేసి ఘనంగా ఆదివారం ఉదయం నిర్వహించారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బంజారా పిల్లలు చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆయన అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బంజారా కల్చర్ ప్రోగ్రాం ఆడిన వారిని తిలకించారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు పిల్లల్ని బాగా చదివించి కలెక్టర్లు, ఎమ్మార్వోలుగా, స్థిరపడాలని అన్నారు. బాగా చదువుకొని రాణించిన వారికి సొంత ఖర్చులతో బట్టలు ఇస్తానని తెలిపారు. ఆరోగ్యపరంగా ఏ ప్రైవేట్ నిజామాబాద్ జిల్లాలో జిల్లా ఆస్పత్రికి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని ఆయన సభా ముఖంగా తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రి వెళ్లకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పద్మ రత్ రెడ్డి, ఆచన్పల్లి వార్డు లక్ష్మి, బోధన్ ఎమ్మార్వో విటల్ , రెంజల్ ఎమ్మార్వో , సాలూర ఎమ్మార్వో, ఎడపల్లి ఎమ్మార్వో, అడిషనల్ కలెక్టర్ , కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సర్పంచులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సన్మానం

❑ మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య

భద్రాద్రి కొత్తగూడెం. ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టేకులపల్లి మండలంలోని మహిళా సర్పంచులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రెగళ్ళపాడు రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మహిళా సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే కనకయ్య శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి పనుల్లో మహిళలు చురుకుగా పాల్గొనడం సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా ప్రజా






ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వంలోని అనేక పథకాలను మహిళల పేరుతో అందిస్తున్నామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు రావడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు కూడా ముందుకు రావాలని, ముఖ్యంగా రాజకీయ రంగంలో మహిళలు రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే కనకయ్య పేర్కొన్నారు. మహిళలకు ప్రజా ప్రతినిధులుగా అవకాశాలు కల్పిస్తూ వారి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన మహిళా సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సేవలను గుర్తించి సన్మానించడం పట్ల వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# అనాధ మహిళకు చివరి సంస్కారాలు నిర్వహించిన బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం ( జన సంఘర్షణ)

బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని కాకతీయనగర్ కాలనీలో అనాధ మహిళకు గ్రామ సర్పంచ్ గుగులోత్ శాంతి-కిషన్ నాయక్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు. కాకతీయనగర్‌కు చెందిన ముత్యాల భద్రయ్య సతీమణి గత 20 రోజులుగా తిండి లేక, చూసుకునే వారు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ఆమె ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ ఉండగా, నిన్న రాత్రి ఆమె మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులు వెంటనే బయ్యారం గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి-కిషన్ నాయక్‌కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన సర్పంచ్ శాంతి-కిషన్ నాయక్ అక్కడికి చేరుకొని, మృతదేహాన్ని స్వయంగా ట్రాక్టర్‌లో తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వైజర్ గుగులోత్ కిషన్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, బీరెడ్డి సంగయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, కాలనీ వాసులు కూడా పాల్గొని చివరి వీడ్కోలు పలికారు.

# ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మార్చి 8 (జన సంఘర్షణ)




ఖమ్మం జిల్లా తెలుగు దేశం పార్టీ ఖమ్మం కార్యాల యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన మాట్లాడుతు అన్ని రంగాలలో మగవారి తో పాటు మహిళలు పోటీపడటం సంతోషకరమని స్వర్గీయ నందమూరి తారకరామారావు మాజీ ముఖ్యమంత్రి మహిళలకు గుర్తింపు తెచ్చారని స్థానికసంస్థలు ప్రధానంగా ఆస్తి హక్కు కల్పించారని అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేసారని అలాగే తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా వున్నప్పుడు డ్వాక్రా సంఘాలే కాక అనేక మహిళా సాధికారిక కమిటీలను ఏర్పాటు చేసారని రాజకీయంగా కూడ మహిళలను ఎంపీ, ఎమ్మెల్యే తదితర కీలక పదవులను కట్టబెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కోడెమ్ సీతాకుమారి

మార్చి 8 (జన సంఘర్షణ)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్న దిశ ఉమెన్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు అభివృద్ధిలతో తమ వంతు అందిస్తున్న ఏకైక వ్యక్తురాలుగా మహిళలు భావితరాలకు ఆదర్శమని దిశ ఉమెన్ ప్రొడక్షన్ వెల్ఫర్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెమ్ సీతాకుమారి మాట్లాడుతూ మహిళలు దేశంలో ఎక్కడున్నా మహారాణులుగా ఉండాలని ప్రపంచానికి ఆదర్శమని తమ శక్తివంత కృషి ఫలితంగా ప్రతి ఒక్కరు ఉద్యోగ అవకాశాలు రాణిస్తూ వారి జీవితభావితరాలకు భవిష్యత్తు ఆదర్శవంతులుగా తీర్చిదిద్దుతామని ప్రతి మహిళ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ దేశానికి ఆదర్శంగా ఉండాలని ఆమె అన్నారు. ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకొని శాలువ తో పుష్పగుచ్చాలు ఇచ్చుకొని ఒకరికి ఒకరు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దిశా ఉమెన్ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కోడెమ్ సీతాకుమారి, భోగ లక్ష్మి, మంజుల, ధనమ్మ, సీత, మల్లేశ్వరి, అమల, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అస్థిత్వం ఎరుగని అమ్మ ఆమె...!!

హైదరాబాద్ మార్చి 08 (జన సంఘర్షణ):



కుటుంబ క్షేమమే
తన పరమావధిగా భావించి
కట్టుబాట్లు అనే
ఆంక్షల వలయంలో
జీవించే ఒంటరి ఆమె...!
సృష్టికి మూలం అయినా
అస్థిత్వం ఎరుగని అమ్మ ఆమె...!!
తన కోరికలకు తలకొరివిపెట్టి
తనవారి కోరికలకు ఊపిరిపోసే
తపస్వీ మణి ఆమె...!
అభిరుచులను మరిచి
అలవాట్లను మార్చుకుని
కుటుంబానికై కరిగిపోయి
వెలుగును పంచే క్రొవ్వొత్తి ఆమె...!!
త్యాగాలకు వారధి ఆమె...!
అభివృద్ధికి సారధి ఆమె...!!
నిరంతరం శ్రమించే శ్రమజీవి ఆమె...!
ఆటు పోటులు ఎన్ని ఎదురైనా
పట్టు విడువని ధీశాలి ఆమె...!!
నిర్లక్ష్యానికి, నిరాధరణకు
ఆయువుపోసే నేటి సమాజంలో...
కర్తవ్య దీక్షను నెత్తికి ఎత్తుకొని
ఆశయ సాధన దిశగా సాగుతున్న
అలుపెరుగని బాటసారి ఆమె...!
అణచి వేతకు ఆజ్యం పోస్తున్న
పురుషాధిపత్యపు పీఠాన్ని
కూకటి వేళ్ళతో పెకిలించడానికి
సంకల్పం అనే గుణపం పట్టి
గుర్తింపు అనే దారిని తవ్వుకుంటూ
తణువంతా ఆత్మవిశ్వాసాన్ని నింపుకొని
సాధికారత దిశగా అడుగులేస్తున్న
తరుణీమణి ఆమె...!
బిగి సడలని ధైర్యాన్ని
గుండె పొరల్లో నింపుకొని
మగాడి బతుకును
గాడిలో పెట్టగల సేనాని ఆమె...!
తీరం చేరే దాక ఆగని కెరటం ఆమె...!
సహనం నశిస్తే సునామి సృష్టించగల పెను తుఫాన్ ఆమె...!
అందుకే ఆమెను గౌరవిద్దాం
బాల్యంలోనే బలితీసుకోకుండా
ఆమెను బ్రతుకనిద్దాం...!!
అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు..

**-అంజిబాబు నాగుల, జర్నలిస్ట్ మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, హైదరాబాద్.**

# ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు వెంటనే ఆపాలి

**సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిరసన**




భద్రాద్రి కొత్తగూడెం-ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ )

ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న నిరంకుశ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఇల్లందులో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు డి. ప్రసాద్ మాట్లాడుతూ చిన్న దేశమైన ఇరాన్‌లో అణు ఆయుధాలు ఉన్నాయనే సాకుతో అగ్రరాజ్యం అమెరికా తన మిత్ర దేశం ఇజ్రాయిల్‌తో కలిసి ఏకపక్షంగా దాడులు చేయడం దారుణమని అన్నారు. గత నెల 28వ తేదీ నుండి కొనసాగుతున్న ఈ దాడుల్లో చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు వంటి అమాయక ప్రజలు బాంబుల వర్షంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలన్నీ ఈ దాడులను ఖండిస్తున్నప్పటికీ అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు మొండివైఖరిని కొనసాగిస్తున్నాయని విమర్శించారు. ఐక్యరాజ్యసమితి వెంటనే కలుగజేసుకుని ఈ యుద్ధాన్ని ఆపే దిశగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలు అమెరికా-ఇజ్రాయిల్ నిరంకుశ వైఖరిని ఖండించి, ఇరాన్‌కు మద్దతుగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, రంగన్న, హర్ష, తోడేటి నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పోలీస్ స్టేషన్లో మహిళ దినోత్సవం

బోధన్ : మార్చి:08 జన సంఘర్షణ




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లను, మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ సింగ్ను ఘనంగా సన్మానించారు. మహిళలు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ హాబీబ్ సిబ్బంది పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
09 మార్చి 2026

# నేతాజీ నగర్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

❑ **మహిళలను ఘనంగా సత్కరించిన రాగం దయాకర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.**

హైదరాబాద్,శేరిలింగంపల్లి మార్చి 08, (జన సంఘర్షణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నేతాజీ నగర్ కాలనీలోని మహిళలను రాగం దయాకర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘనంగా శాలువా కప్పి సత్కరించినారు. ఈ సందర్భంగా రాగం దయాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రథమంగా మహిళలకు అంతర్జాతీయ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు సమాజ శక్తులుగా ఎదగాలని అన్నారు. ఒక కుటుంబాన్ని చక్కదిద్దే అపారమైన శక్తి సంపన్నులు, వారి అపారమేదస్సును దేశ అభివృద్ధి కోసం ఉపయోగించాలి అని అన్నారు. నేటి కాలంలో మహిళ అనే పదం ఒక శక్తితో సమానమని, అన్ని రంగాల్లో వారు రాణిస్తుండడం వారు దేశ అభివృద్ధిలో నాయకత్వం వహించడం అన్నింటికన్నా ముఖ్యమైనది మన పుట్టుకకు కారణం మహిళ అని చెప్పుకోవడం మగవానికి గర్వకారణం. ఒక కుటుంబాన్ని అన్ని రకాలుగా నిర్వహించడమే కాకుండా గ్రామాలను మండలాలను జిల్లాలను రాష్ట్రాలను దేశాలను కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. వంటింటి కుందేలు అనే నానుడిని చెరిపేసి సమాజంలో సివంగి లా ఉండాలని అన్నారు. నేను మగవాణ్ణి అనే అహంకారం వదిలేసి ప్రతి ఆడపిల్లను అమ్మలా అక్కలా భావించాలని అన్నారు. ఆడ మగ అని తేడా లేకుండా సాంప్రదాయ పద్ధతిలో మనందరం ఈ భారతావని పై ఆనందంగా ఒకరికొకరు సహకరించుకుంటూ జీవనం సాగించాలని అన్నారు. మరొక్కసారి మహిళా ప్రజలకు ప్రతినిధులకు చిన్న పెద్ద తేడా లేకుండా అందరి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ,, రజిత చిట్టెమ్మ లాలెడ్డి, రాధా రాణి రెడ్డి, జయ రెడ్డి, శారద, రాధిక, శిల్ప, లావణ్య యాదగిరి, యశ్వంత్ యాదవ్, రమేష్,,భాస్కర్, సాయి, సతీష్, నేతాజీ నగర్ కాలనీ పెద్దలు మహిళా సోదరిమల్లె యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహిళా సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సొంతింటి కలలు నెరవేర్చుతున్న ఇందిరమ్మ ఇల్లు పథకం

❑ **పేదల ఆత్మీయ బంధువు ఎమ్మెల్యే మదన్ మోహన్**

తాడ్వాయి: మార్చ్ 08 (జనసంఘర్షణ) తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో 33 ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ కాగా లబ్ధిదారులు 25 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పనులు కొనసాగుతున్నాయని తాడ్వాయి మండలం అధ్యక్షులు జుక్కటి వెంకటరెడ్డి ఆయన తెలియజేశారు. కృష్ణాజివాడి గ్రామంలో ఆదివారం మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహప్రవేశం ప్రారంభించిన ఇందిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు ,అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఏనుగు, నరసింహారెడ్డి ఆయన మాట్లాడుతూ.. జంగం శివకృష్ణ, తనునుకున్న పాత ఇల్లు గత సంవత్సరం ప్రమాదవశాత్తు అగ్నికి కాలిపోవడంతో, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ చూసి పరామర్శించి పేదలకు అండగా ఉండే కాంగ్రెస్ ప్రభుత్వం అని మీకు మేమున్నామంటూ ఆత్మీయ భరోసా కలిగిస్తూ ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నూతన ఇల్లులు నిర్మించుకోవాలని ఆయన చెప్పిన ఆత్మీయ భరోసా మాటలతో జంగం శివకృష్ణ ఇందిరమ్మ ఇల్లును నిర్మించుకొని గృహప్రవేశం చేసినందుకు ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం జంగం శివకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదవారికి మంచి ఆశ జ్యోతి పథకమని ఆనందం వ్యక్తం చేస్తూ ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమలత రామరాజు వార్డ్ మెంబర్ ఏనుగు సంజీవులు , తాడ్వాయి మండలం అధ్యక్షులు, జుక్కటి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ విప్ ,షౌకత్ అలీ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఏనుగు నరసింహారెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు విట్టల్ రావు , బందేల ,సంతోష్, రాజీవ్ కుమార్, జంగం భూషణం, గడిల, నారాయణరావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కారు మోటర్ సైకిల్ యాక్సిడెంట్ ఒక్కరికి గాయాలు..

తాడ్వాయి: మార్చ్08 (జన సంఘర్షణ) తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామ శివారు ప్రాంతంలో శనివారం రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో కామారెడ్డి నుండి తాడ్వాయి వైపు వెళ్తున్న కుప్రియాల్ గ్రామానికి చెందిన ఉప్పు ,ఓంకార్ టాటా నెక్సాన్ కారులో ఎర్రపహాడ్ నుండి కొత్తపల్లి అర్జున్ గౌడ్ కామారెడ్డి వైపు వెళ్తున్న కృష్ణాజీ వాడి గ్రామ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది.అని ఎస్సై నరేష్ ఆయన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న అర్జున్ గౌడ్ వ్యక్తికి గాయాలు కాగా, వెంటనే స్థానికులు, పోలీసుల సహాయంతో అతడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి తదుపరి చర్యలు చేపట్టడం జరిగింది. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. తాడ్వాయి ఎస్సై ఆయన తెలియజేశారు.






# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

❑ **ఆడపడుచులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.**

హైదరాబాద్, మార్చి 08,(జన సంఘర్షణ):



మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి క్యాంపు కార్యాలయంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కలసి కేక్ కట్ చేసి ఆడపడుచులకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లోనూ మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తూ ముందుకు వెళుతున్నారని,స్త్రీ లేనిదే జననమే లేదని, భూదేవి అంత ఓర్పు ఉన్న ఆ స్త్రీ మూర్తికి మనం ఏమి ఇచ్చినా కూడా రుణం తీర్చుకోలేమని అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరూ తమ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకుంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..

# రైతునగర్ గ్రామంలో జల మహోత్సవం...

బీర్కూర్, మార్చ్ 08 (జనసంఘర్షణ)



జల్‌జీవన్ మిషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా లో మొట్ట మొదటగా ఈ కార్యక్రమం రైతునగర్ గ్రామము నందు సర్పంచ్ అధ్యక్షతన ఆర్‌డబ్లూఎస్ డిపార్ట్మెంట్ వారు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దినేని నాగరాజా కుమారి, ఎంపీడీవో శ్రీ నిధి, ఎంపీవో మహబూబ్, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, డి.రమేష్ ,అరుణ్ కుమార్, మున్ని నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జగదీష్, ఉపసర్పంచ్ పోతుల శ్రీను, సమస్త వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

8.. మార్చి.. జన సంఘర్షణ ఈ ఒక్క వీడియోని గమనించగలరని వేడుకుంటున్నాం. ప్రభుత్వం రాకముందు ఇప్పుడు కాంగ్రెస్ లీడర్లమని కాంగ్రెస్ కోసం కష్టపడమని పదవుల కోసం పోరాడుతూ సెటిల్మెంట్ ల కోసం ఆరాటపడుతూ సీనియర్ కాంగ్రెస్ ని నాయకులను ఈ వీడియోలో ఉన్న కష్టపడ్డ కార్యకర్తలు పక్కకు పెట్టి వాళ్ళ కులాలపరంగా బంధువులు పరంగా స్నేహాల పరంగా సెటిల్మెంట్ల పరంగా కమిటిమెంటు ఉన్న వాళ్ళని కాంగ్రెస్ నాయకులమని ఇప్పుడు చెప్పుకుంటూ పూటకు ఒక ఫ్లెక్సీలు పెడుతూ గంటకు ఒక పోస్టులు పెడుతూ గ్రూపులలో ఆ నాయకత్వం జిందాబాద్ ఏ నాయకత్వం జిందాబాద్ కాంగ్రెస్ జిందాబాద్ అని కేకలు పెట్టే వాళ్లకి మా సీనియర్ ఆరోజు కష్టపడ్డ మేము ఈ వీడియో చూడండి. ఒక్కసారి బుద్ధి తెచ్చుకోండి. సిగ్గుతో తలదించుకోవడం నేర్చుకోండి. ఖబర్దార్ పక్కనపెట్టినంత మాత్రాన నష్టం ఏమీ లేదు. టైం కోసం చూస్తున్నాం. అది కూడా వస్తది. అప్పుడు చెప్పుతం సమాధానం.

# భద్రాద్రి రేషన్ డీలర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/మార్చి 8 (జన సంఘర్షణ)



తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్. జిల్లాములకలపల్లి ముక్కమామిడి ప్రాజెక్టు నందు తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని కొంతమంది మహిళ రేషన్ డీలర్లకు ఊకె జమున, లీలా ఈసం, పడిగా సరోజి, సున్నం నాగమణి, కాక పద్మ, మెండి సరోజిని. కే ఈశ్వరమ్మ, వారిని పుష్ప గుజ్జాలతో సాల్వాతో ఘనంగా సన్మానించారు. తదుపరి రేషన్ డీలర్స్ అందరూ కలిసి భోజనాలు చేశారు. జిల్లా అధ్యక్షులు ఊకె శేఖర్ మాట్లాడుతూ మహిళలు నేడు అని రంగాల్లో ముందున్నారని, ప్రతి మహిళ వారి కుటుంబంలో దైవ శక్తితో సమానమని, లింగ వివక్షను రూపమాపి, సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, కుటుంబం కోసం, సమాజం కోసం మహిళలు చేసే కృషిని గుర్తించి వారిని గౌరవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా దేవసింగ్, భద్రాచలం డివిజన్ ప్రెసిడెంట్ సందీప్, జిల్లా ఉపాధ్యక్షులు సాయి కౌశిక్, కొర్స నాగేశ్వరరావు, అజ్మీరా రామ, బానోతు బాలు, జాటోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు....

రామారెడ్డి: మార్చ్ 08 (జనసంఘర్షణ)



మండలంలోని పోసాని పేట, గోకుల్ తండా, గ్రామాల్లో ఆదివారం మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మహిళా దినోత్సవ సందర్భంగా ఆయా గ్రామాల జీపీ తరపున గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్స్, ఐకేపీ అధ్యక్షురాలు, ఆశావర్కర్లు, నర్సు లు, స్కూల్ టీచర్లు, వంట నిర్వాహకులకు, సర్పంచ్‌లు తండా సర్పంచ్ మోహన్ నాయక్, పోసాని పేట సర్పంచ్ సుద్దాల లింగం, ఉపసర్పంచ్ మంజుల, అంజయ్య ,వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాజేష్, నరేష్ గ్రామ పెద్దలు, కలిసి మహిళలకు శాలువా మెమోంటోతో సన్మానం చేశారు.

# వెంకటాపూర్ తండాలో జగదాంబ దేవి బంజారాల సేవాలాల్ మహారాజ్ 22 వార్షికోత్సవం ..

ఎల్లారెడ్డి: మార్చ్ 08 (జనసంఘర్షణ) ఆధ్యాత్మిక గురువులు బాబు సింగ్ మహారాజ్, బిక్షు మహారాజ్ ల ఆధ్వర్యంలో జరిగిన జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ మందిరం 22 వ వార్షికోత్సవం సందర్భంగా జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. వార్షికోత్సవ ఉత్సవాలలో ప్రధానమైన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని బంజారా సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం భాస్కర్ రెడ్డి. అనంతరం బాన్సువాడ గ్రామీణ మండలం జేకే తండాలో జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ మందిరం 11 వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భాస్కర్ రెడ్డి. పాల్గొన్న బాన్సువాడ, గాంధారి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు బంజారా సోదర సోదరీమణులు.





## అహల్య ఉమెన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారి శక్తి స్వరూప కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్




హైదరాబాద్ సిటిబ్యూరో /మార్చ్ 8( జనసంఘర్షణ )

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అహల్య ఉమెన్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పూనమ్ నోముల్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నారి శక్తి స్వరూప కార్యక్రమం ద్వారా సేవ, అభివృద్ధి పథంలో విజయాలు సాధించిన మహిళా మణులను గౌరవించే కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌కి సన్మానం నిర్వహించారు. అతిథులుగా, డిసిపి సునీత , డాక్టర్ మీనాక్షీ పద్మనాభం, డాక్టర్ కాంచన్ అమిత రాణి, సారిక భర్గె, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ హాజరైయ్యారు.కార్యక్రమంలో గీతికా, పాయల్ నోమల్వర్, విజేందర్, కిరణ్, సూర్య, ఎన్.రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం వేడుకలు

- రాజేశ్వరిని సన్మానించిన ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్చి రామారావు.




హైదరాబాద్ మార్చి 08,(జన సంఘర్షణ):

కూకట్పల్లిలోని ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరి ంచుకొని రాజేశ్వరి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రాజేశ్వరిని ఆకాంక్ష పౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్చి రామారావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి గుమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న, ప్రముఖ వ్యాపారవేత్త సాయి, గోరంట్ల స్వాతి, సామాజిక సేవకులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## బాస్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

-మహిళలకు స్వీట్లు. నూతన వస్త్రాలు.



మనుబోలు. 8.32026(గరుడ దాత్రి )

పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా. గూడూరు రెండవ పట్టణ పరిధిలోని మధురెడ్డి గిరిజనకాలనీలో నివాసమున్న మహిళా కార్మికులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆద్వర్యంలో ఆసంస్థ కార్యదర్శి కూరపాటి సుప్రియ చేతులమీదుగా నూతనవస్త్రాలు, స్వీట్లలను అందజేసి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ అద్యక్షులు, యస్సీ,యస్టి అట్రాసిటి కమిటి మాజీసభ్యులు డా.కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ మనసంస్థ గడచిన 18సం:లుగా బడుగు బలహీనవర్గాలకు చెందిన మహిళా కార్మికులను గుర్తించి వారిని సత్కరించడంతోపాటు వారికి ఆర్థికస్వావలంభన చేకూర్చగల చేతివృత్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రత్యేకించి బలహీనవర్గాలవారి పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే మార్గాలనూ, బాల్యవివాహాల నిర్మూలనకూ తగు చూచనలందజేసి అవగాహన కల్పించారు. అనంతరం గిరిజన బాలబాలికలకు బిస్కెట్లు,మిఠాయిలూ పంచిపెట్టారు పైకార్యక్రమంలో బాస్ స్వచ్ఛంథ సేవాసంస్థ భాద్యులు యశ్వంత్, సాయి, సతీష్, దీపిక ,సౌజన్య ,సుబ్బమ్మ, అమ్ములు, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళల శక్తి సమాజ అభివృద్ధికి మార్గదర్శకం





నెల్లూరు జిల్లా మార్చి 08,(జన సంఘర్షణ):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ గోమతి నగర్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ టిడ్కో చైర్మన్, జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ మహిళలకు శాలువాలు కప్పి, బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేములపాటి అజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. కుటుంబం నుంచి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారని, వారి కృషి మరియు ప్రతిభ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. అలాగే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మహిళలకు గౌరవం, భద్రత సమాన అవకాశాలు కల్పించేందుకు జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మహిళలు రాజకీయాలు, విద్య, ఉద్యోగాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవికుమార్, పప్పు నారాయణ ఆఫీసు ఇన్చార్జి జమీర్ తో పాటు వీర మహిళలు. శాంతికల ( దిశా కమిటీ మెంబర్), నందిని, లత, కామాక్షి, ప్రమీల, వాణి తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# అమ్మగా ప్రేమను, చెల్లిగా తోడును, భార్యగా బాధ్యతను పంచుతూ ప్రతి రూపంలోను ప్రపంచాన్ని నడిపిస్తున్నది

- మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి.
- మహిళల శక్తి, ధైర్యం, సాధన సమాజానికి ప్రేరణ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నది.
- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



హైదరాబాద్, మార్చి 08,(జన సంఘర్షణ):

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేపీహెచ్ బి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..మన భారతీయ సంస్కృతిలో మహిళను శక్తి స్వరూపిణిగా పరిగణిస్తారు. అమ్మగా కుటుంబాన్ని నిలబెట్టే శక్తి, అక్కగా ఆప్యాయతను పంచే ప్రేమ, భార్యగా జీవితానికి అండగా నిలిచే ధైర్యం, సమాజానికి దిశానిర్దేశం చేసే నాయకత్వం వంటి లక్షణాలు మహిళలకు ఉన్నాయి అన్నారు. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ..మహిళల గౌరవం, భద్రత, సమాన హక్కుల కోసం పోరాడుతూ, మహిళలకు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. మహిళలు బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, మహిళా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ, మైనారిటీ, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ మార్చి 08,(జన సంఘర్షణ):

టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం రోజు హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మహిళ ఎవరికి దేనికోసం భయపడాల్సిన అవసరం లేదని అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తుంది అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారన్నారు. ప్రతి మహిళ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆలోచించాయి. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం,సీనియర్ నాయకుడు గాలి బాలాజీ ,మేడ్చల్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు లక్ష్మి, ఏఎంసి చైర్మన్ పుష్పరెడ్డి మరియు పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు నాయకురాలు బ్లాక్ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ ఘనంగా జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 08,(జన సంఘర్షణ):

బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ జన్మదిన వేడుకలు అభిమానులు, మిత్రులు, నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు భూక్య రవి నాయక్ సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు నాయకులు రవి నాయక్ సేవాలాల్ సేన కార్యకలాపాలలో చురుకుగా పనిచేస్తూ బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ జన్మదిన వేడుకల్లో మద్దినేని గుట్టయ్య, ఆంగోతు శ్రీకాంత్ నాయక్, సాక్షి వీరన్న, ఆంధ్రజ్యోతి గిరి, వార్త విలేఖరి సుమన్ రెడ్డి, బాబు సార్, కొమిరి వెంకన్న, అజ్మీర రూప్లా నాయక్, మంగీలాల్ నాయక్, జాటోత్ర రవి నాయక్, బోడ బాలు నాయక్, ఎస్.కె మౌలానా, నరేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్, అరుణ్ నాయక్, అనిల్ నాయక్, అజ్మీర వీరన్న నాయక్, అజ్మీర ప్రవీణ్ నాయక్, రాజా నాయక్ తదితరులు పాల్గొని రవి నాయక్‌కి పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరగగా, చివరగా పాల్గొన్న వారందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.

## భార్యాబిడ్డతో వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో మహిళ పరిస్థితి విషమం





మార్చి 08,(జన సంఘర్షణ):

కార్వేటి నగరం లోని చాకలి వాని గుంట గిరిజన కాలనీ కి చెందిన భర్త భార్య బిడ్డల తో పల్లి పట్టు వైపు వెళ్తుండగా వెనుక నుంచి మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మహిళకు తల వెనుక భాగం తీవ్ర రక్త గాయం కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న మహిళ ను అలాగే కే ఎం పురం గ్రామానికి చెందిన వెనుక నుంచి ఢీకొన్న వ్యక్తి స్పృహ లేకపోవడంతో కార్వేటినగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి అనంతరం రెండు 108 వాహనాలు ద్వారా ఇరువురిని మెరుగైన వైద్యం కోసం తరలించారు. అయితే గాయపడిన వారిని కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తీసుకొని రాగా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది చికిత్స నిర్వహించారు. అప్పటికి 108 అందుబాటులో లేకపోవడంతో తిరిగి వచ్చేంతవరకు రోగులను 108 వాహనలో మెరుగైన వైద్యం కోసం తరలించారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మహిళా ఎంపీటీసీలు, మహిళా సర్పంచులకు శిక్షణ కార్యక్రమం



సోమల, మార్చ్ 08 (జన సంఘర్షణ):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమల మండల కేంద్రంలో మహిళా ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో జి.వి.ఎస్.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో సోమల ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళా ఎంపీటీసీలు, మహిళా సర్పంచులు పాల్గొన్నారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు, పంచాయతీ పరిపాలనలో మహిళా ప్రజాప్రతినిధుల పాత్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై అధికారుల ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధిలో మహిళా నాయకత్వం ఎంత ముఖ్యమో వివరించి, ప్రజలకు చేరువగా ఉండే విధంగా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రత్యేకంగా గ్రామపంచాయతీల్లో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయడం, గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎంపీడీవో జి.వి.ఎస్.వి. ప్రసాద్ తెలిపారు. మహిళా ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పంచాయతీ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన నిర్వహణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పథకాలు, నిధుల వినియోగం, గ్రామ సభల నిర్వహణ, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై కూడా వివరించారు. మహిళా ప్రజాప్రతినిధులు గ్రామస్థాయిలో నాయకత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులు కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎదురయ్యే సవాళ్ల గురించి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకాలు అధికారులు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, మహిళా సర్పంచులు, మహిళా ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళాభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి



మనుబోలు మార్చ్ 08 (జన సంఘర్షణ):
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత మహిళలకు పలు రంగాల్లో ప్రత్యేక గుర్తింపు లభించిందని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు. స్థానిక కోదండరామ పురం సి. పి. ఆర్. కళ్యాణమండపం లో ఆదివారం మహిళా దినోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిహక్కుతో పాటు రిజర్వేషన్ అవకాశాలు కల్పించారు చంద్రబాబు నాయుడు పొదుపు లక్ష్మి గ్రూపుల పేరుతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టారు .పొదుపు మహిళలకు ఇచ్చే రుణాలను ప్రస్తుతం రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం చరిత్రలో నిలిచిపోయేలా పథకాలు అమలు చేస్తోంధని చెప్పారు. స్త్రీశక్తి పథకంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారు .ఈ పథకానికి ఆడపడుచుల నుంచి విశేష స్పందన లభిస్తోంది..దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు .తల్లికి వందనం పథకానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది.10 వేల కోట్లకు పైగా నిధులతో చేపట్టిన ఈ పథకం ద్వారా బడికి వచ్చే పిల్లల సంఖ్య పెరగడం శుభ పరిణామం.
ద్రౌపదీ ముర్ము, రేఖాగుప్తా, మమతా బెనర్జీ, సునేత్ర పవార్ వంటి వారు కీలకపదవుల్లో రాణిస్తూ మహిళా మూర్తులకు ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు పెద్దపెద్ద కంపెనీలకు సీఈఓలు, చైర్ పర్సన్లుగా వ్యవహరిస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోనూ మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం.. సీఎస్ఆర్ నిధులతో మహిళల ఆర్థికాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నాం. కృష్ణపట్నంలోని తుఫాన్ షెల్టర్ లో ఆదానీ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు కుట్టుశిక్షణ కార్యక్రమం జరుగుతోందని చెప్పారు. కసుమూరులోనూ ఏపీ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అబ్దుల్ అజీజ్ సహకారంతో కుట్టు శిక్షణ ప్రారంభించాం. త్వరలో కంప్యూటర్ శిక్షణ తరగతులు కూడా ప్రారంభం కాబోతున్నాయి సేయిల్ కంపెనీ ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో 8,9 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయబోతున్నామని సోమిరెడ్డి తెలిపారు .యువగళం స్ఫూర్తితో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా రేపటి నుంచి ఐదు మండలాల్లో సైకిళ్లు విద్యార్థినులకు అందజేయబోతున్నాం. గిరిజన బిడ్డలపైనా ప్రత్యేక దృష్టి పెట్టాం...కాలనీల్లో అవసరమైన వసతులు కల్పించడంతో పాటు ప్రతి బిడ్డ బడికి వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. టిడిపి బుడ్డోడు తాటిపర్తి అనిత్ కుమార్ సభలో అబ్బురపరిచే విధంగా మాట్లాడారు. అనిత్ కుమార్ ప్రసంగం పలువురిని ఆకట్టుకుంది. కొడుకు అనిత కుమార్ ప్రసంగిస్తుంటే తండ్రి డాక్టర్ చిరంజీవి భార్య ఆనందంలో మునిగిపోయారు. ఇంత చిన్న వయసులో అనిత మాట్లాడుతున్న తీరును మహిళలు చప్పట్లు కొట్టారు దినోత్సవానికి మనుబోలు పొదలకూరు నుండి భారీ సంఖ్యలో మహిళలు విచ్చేశారు. వేదిక పైన పలువురు మహిళలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏ. యం. సి. చైర్మెన్ గాలి రామ కృష్ణా రెడ్డి. టి. డి. పి. అధ్యక్షులు పొన్నూరు రామ కృష్ణయ్య. కె. సి. కెనాల్ చైర్మెన్ వి. మస్తాన్ నాయుడు.డ్వామా పి. డి. గంగా భవాని, తాసిల్దార్ రమాదేవి, ఏ. పి. యం. వన జాక్షి, (మనుబోలు )వెంకటాచలం ఏ. పి. యం. రుక్మిణి. ముత్తుకూరు ఏ. పి. యం. నిర్మల. తోటపల్లి గూడూరుఏ. పి. యం. విజయలక్ష్మి, సి. సి. యల్. ప్రసన్న, కూరపాటి శ్రీను. రాజేశ్వరి, కె వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, నీటి సంఘ అధ్యక్షులు పి రామి రెడ్డి.కిరణ్ కుమార్, అమీర్ బాషా, చేరెడ్డి పద్మ నాభ రెడ్డి, శివుడు రాజా గౌడ్, సాని వెంకట రమణయ్య.చింతలవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు

- పాల్గొన్నరాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

పుంగనూరు మార్చ్ 08 (జన సంఘర్షణ):
పుంగనూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పుంగనూరు ఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు బాలినేని కవిత, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడకు విచ్చేసిన మహిళామ తల్లులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్నాను , తొలుత ఈ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం మహిళలు స్వయం శక్తితో తమ కాళ్లపై నిలబడి ధైర్యంగా బ్రతకడానికి అదేవిధంగా మహిళలు పారిశ్రామికవేత్తలుగా అవకాశాలు కల్పించడానికి మొట్టమొదటిసారిగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘం ఏర్పాటు చేసి వారిని ఏకతాటిపై తీసుకురావడానికి, తన వంతు ప్రయత్నం గా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మహిళలు కష్టపడకూడదు కంటితడి పెట్టకూడదు అనే నినాదంతో మహిళల కోసం దీపం పథకం ఏర్పాటుచేసి ఉచితంగా సిలిండర్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ద్వారా సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేసి సంవత్సరానికి 2 వేల రూపాయలు ఒక కుటుంబానికి వచ్చినట్లు అయిందని గుర్తు చేశారు , ప్రతి కుటుంబంలో ఉన్న పిల్లలు చదువుకోడానికి 15 వేల రూపాయలు చొప్పున తల్లికి వందనం కింద ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కింది అన్నారు. ఆ విధంగా మహిళలకు తోడుగా నిలబడ్డారని కొనియాడారు మహిళా మణులు ఎక్కడికైనా ప్రయాణం చేయాలంటే అధిక బస్సు చార్జీలు తట్టుకోలేక ఇబ్బందులు పడుతుంటే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో ఎక్కడికైనా ఫ్రీగా వెళ్లడానికి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఉచిత బస్సు సౌకర్యానికి సంవత్సరానికి అయ్యే ఖర్చు 2 వేల తొమ్మిది వందల కోట్లు ఆర్టిసి యాజమాన్యానికి మహిళల కోసం కూటమి ప్రభుత్వం ద్వారా ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు, ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు, అనంతరం పుంగనూరు మార్కెట్ యార్డ్ ఆవరణలోముస్లిం సోదరులు రంజాన్ ఉపవాసాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, టిడిపి ఇన్చార్జి చల్ల



రామచంద్రారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో నందమూరి తారకరామా పేద బడుగుల సేవా సంస్థ, ఎన్టీఆర్ క్లినిక్ నిర్వాహకుడు దుద్యాల అప్పి రెడ్డి యాదవ్ ఏర్పాటు చేసిన 79 రూపాయలకే ఎన్టీఆర్ వైద్య సేవ పోస్టర్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో, అన్నమయ్య జిల్లా డీపీఎం లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, పుంగనూరు ఏపీఎం కృష్ణప్ప , మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయ్ కుమారి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటరమణ రాజు, లాయర్ వెంకటముని యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి యాదవ్, పుంగనూరు పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు సివిరెడ్డి, రామకృష్ణంరాజు, శ్రీకాంత్, రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలడుగు రెడ్డప్ప నాయుడు, పుంగనూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బాలినేని కవిత, పుంగనూరు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుడు మాధవరెడ్డి, చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు లక్ష్మీపతి రాజు ముస్లిం మైనార్టీ నాయకులు స్వయం సహాయక సంఘాల అధికారులు ముస్లిం మైనార్టీ వర్గాలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నన్ను చిత్తూరు జిల్లా కు నియమించడం జరిగింది



జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు నాకు కార్వేటినగరం పోలీస్ స్టేషన్ ఇవ్వడం జరిగింది. పోలీస్ అంటే భయం కాదు పోలీస్ అంటే ఒక నమ్మకం అని మా ఎస్పీ మాకు నేర్పించడం జరిగింది. ఈ మండలంలో ఛార్జ్ తీసుకోగానే అది పెద్ద జాతరైనా బంగారమ్మ జాతరతో నా ఉద్యోగం ప్రారంభమైనది. అదే విధంగా అందరికి సమ న్యాయం చేయడమే నా యొక్క కర్తవ్యంగా పని చేస్తున్నాను. మండలంలో చీకటి గా ఉన్న పరిసరాలను ఎంపీడీవో సహకారం తో లైట్స్ పెట్టించడం జరిగింది.. ధైర్య స్పర్శ లో భాగంగా అమ్మపల్లి డాం ను పైలట్ ప్రాజెక్ట్ గా అధికారులు సెలెక్ట్ చేయడం మరింత సంతోషం ని తెచ్చిపెట్టింది.మా నాన్న కూడా సబ్ ఇన్స్పెక్టర్ కావడం నాకు మరింత ప్రోత్సహం ని చేకూరుస్తుంది. మండల ప్రజల యొక్క భద్రత నా బాధ్యత గా పని చేస్తానని హామీ ఇస్తున్నాను.ఈ అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని కొన్ని మాటలు మనతో పంచుకున్నారు. కేవలం చదువు మాత్రమే మన జీవితాలని మార్చాగాలదని ప్రతి యొక్క అమ్మాయి కి చదువు చాలా అవసరమని చెప్పారు.

## అవమానాలే నా స్థాయికి పునాది

కార్వేటినగరం మార్చ్ 08 (జన సంఘర్షణ):
అవమానాల నా స్థాయికి పునాది మారిందని ఎస్ఐ తేజస్విని అన్నారు. కార్వేటినగరం మండలం లో ఈ పేరు తెలియని వారు లేరు .మా అమ్మ హేమలత నాన్న కృష్ణయ్య లకు నేను రెండవ సంతానం. మొదట సంతానం కుమారుడు కాగా సుమారు 21 సంవత్సరాల వయసు లో అనారోగ్యంతో మృతి చెందాడు.దీనితో కుటుంబం లో ఒక్కసారిగా విషాద ఛాయాలు అలుముకున్నాయి. ఏమి చేయాలో తెలియని సందర్భం. ఇది ఇలా ఉండగా మా అన్న కాలం చెందిన తర్వాత అనేక హేళన లు. అమ్మాయి కదా ఏమి సాధిస్తుంది. ఎవడికయినా ఇచ్చి పెళ్లి చేసేయండి అని ఒకరు. అమ్మాయి కదా ఆమెకి దేనిలో వాటా ఉండకూడదు అని మరొకరు, ఒకటి కాదు రెండు కాదు ఇలా ఎన్నో మాటలు గుండెలకు గుచ్చుకునేలా మాట్లాడరు.ఈ మాటలు గట్టిగ నా చెవిలో పడ్డాయి ఆ క్షణం ఏదయినా గొప్పగా సాధించాలని ఒక ఆలోచన వచ్చింది. ఎలా ఐనా మా తల్లి తండ్రులకు ఒక కొడుకు లాగా నిలపడాలి అని గట్టిగ నిర్ణయించుకున్న. వెంటనే డిగ్రీ పూర్తి చేసుకోగానే కోచింగ్ నిమ్మిత్తం హైదరాబాద్ వెళ్లడం జరిగింది. అక్కడ కూర్చొని రోజుకి 15 గంటలు తగ్గకుండా చదువు లో నిమగ్నం ఐయ్యేదాన్ని. రెండు సార్లు పరీక్ష రాసిననూ విజయం రాలేదు. ఆ తర్వాత ఒకటే ఎక్కిరింతలు దీని కోసమా హైదరాబాద్ వెళ్లవు అని.. ఇది చూసి నాలో ఎలా ఐనా ఉద్యోగం సాధించాలని మరింత కసి తో చదవాలని అనుకున్న. దీని కోసం కాకినాడ శ్యామ్ ఇన్స్టిట్యూట్ కి వెళ్లడం జరిగింది. అక్కడ పెట్టె టెస్ట్ లు నాకు చాలా ఉపయోగ పడ్డాయి. ఉద్యోగం వచ్చాక ఆ సలెక్షన్ లిస్ట్ తీసుకుని ఇంటికి తిరిగి రావడం జరిగింది. మా అమ్మ నాన్న లకు ఇది గో మీ కుమారుడు మళ్ళీ ఇంటికి తిరిగివచ్చాడు అని చెప్పడం తో వాళ్ల ఆనందానికి అవధులు లేవు. ఎవరైతే అవహేళన చేసారో వాలే ఇపుడు నా కోసం వస్తున్నారు.

## వైద్య రంగంలో నర్సింగ్ సిబ్బంది సేవలు వెల కట్టలేనివి




నెల్లూరు జిల్లా మార్చ్ 08 (జన సంఘర్షణ):
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో నిర్వహించిన వేడుకల్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ నిరంతరం కుటుంబ బాధ్యతలు మోసే మహిళలకు ప్రతి రోజూ ప్రపంచానికి మహిళా శక్తిని చాటిచెప్పే రోజేనన్నారు. ఆరోగ్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అపూర్వమైనవని ఆమె కొనియాడారు. ఆసుపత్రికి వచ్చే రోగి బాధను మొదటగా అర్థం చేసుకుని ధైర్యం చెప్పే నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య రంగానికి వెన్నెముక వంటి వారని ఎమ్మెల్యే ప్రశాంతి అభివర్ణించారు. విధి నిర్వహణలో తల్లికున్న ఓర్పును, సోదరికున్న ఆత్మీయతను ప్రదర్శిస్తూ సొంత మనుషులే రావడానికి భయపడిన కరోనా వంటి కష్టకాలంలో కూడా ప్రాణాలకు తెగించి సేవలు అందించిన వీరి సహనం అభినందనీయమన్నారు. వ్యక్తిగత ఇబ్బందులను పక్కనపెట్టి చిరునవ్వుతో రోగులను పలకరించే వీరి త్యాగం వెలకట్టలేనిదని ప్రశంసించారు. కుటుంబ వ్యవస్థలో భార్యాభర్తలు బాధ్యతలను సమానంగా పంచుకుని పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే నిజమైన సమానత్వమని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సేవలను గుర్తించి, వారికి న్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అంకితభావంతో పనిచేసే నర్సింగ్ సిబ్బంది మధ్య ఈ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నర్సింగ్ సిబ్బంది పాల్గొనన్నారు.

## శ్రీరాములవారి కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు దంపతులు

తొట్టంబేడు మార్చ్ 08 (జన సంఘర్షణ):
శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం,పొయ్య గ్రామంలో శ్రీ సీతారామ మందిరం మహాకుంభాభిషేక మహోత్సవంలో కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ముందుగా వారికి ఉమ్మడి చిత్తూరు జిల్లావైసిపి ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు వారి సతీమణి మండల ఎంపీపీ నిర్మలమ్మ వారికి స్వాగతం పలికి వారికీ స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద పండితులచే ఆశీర్వచనం చేయించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పొయ్య గ్రామస్తులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**:-రామగుండం నగరం మేయర్ మహంకాళి స్వామి.**

**గోదావరిఖని, మార్చి 8 -**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి పిలుపు నిచ్చారు.ఆదివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహణను ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లో పర్యవేక్షించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి పౌరుడి భాద్యత.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని స్థానిక శాసన సభ్యులు కృత నిశ్చయంతో ఉన్నందున విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకుండా సానిటేషన్ డ్రైవ్ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు.చెత్త బయట పడ వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని మెప్మా ఆర్ పి లు ఇంటింటా ప్రచారం నిర్వహించాలని అన్నారు.కరపత్రాలు,పోస్టర్ల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని,అయినప్పటికీ వినకుండా చెత్త బయట పడవేసే వారికి రూ 500/- జరిమానా విధించాలని అన్నారు.ఈ సందర్భంగా ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆద్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. నగర మేయర్ మహంకాళి స్వామి స్వయంగా వడ్డించారు. అనంతరం భీమునిపట్నం,ఆటో నగర్ లో పర్యటించి మురుగు నీటి కాలువలో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను పరిశీలించారు. సి సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి



కాలువల్లో చెత్త పడ వేసిన వారిని గుర్తించి జరిమానాతో పాటు నల్లా కనెక్షన్ తొలగించడం వంటి కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు.తదుపరి మేడిపల్లి అన్నపూర్ణ కాలనీలో రోడ్డు వెడల్పు శిథిలాలను పరిశీలించారు.శిథిలాలను వెశేటనే తొలగించడంతో పాటు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించేందుకు చర్యలు చేపట్టాలని,యుద్ద ప్రాతిపాదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం గౌతమి నగర్ లో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్,కశీపోస్ట్ యార్డ్ లను పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డశీపర్ ప్లేసర్,కంపోస్ట్ తయారీ యంత్రాలు మరమ్మత్తులు లేక నిరుపయోగంగా పడి ఉన్నాయని వాటిని వెంటనే ఉపయోగంలోకి తీసుకు వచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.కశీపోస్ట్ యార్డ్ పునరుద్దరించి తడి చెత్తను రీ సైకిలింగ్



చేసి మొక్కల పెంపకానికి పనికివచ్చే ఎరువుగా రైతులకు ఉపయోగపడేలా వాణిజ్యపరశీగా ఉత్పత్తి చేసే ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు.రెండవ డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్ డంపింగ్ యార్డ్ లో నిర్మాణ దశలో ఉన్నందున సాధ్యమైనశీత త్వరగా పూర్తి చేసి నగరంలో సేకరించే చెత్తలో 80 శాతానికి పైగా రీ సైకిలింగ్ చేసే విధంగా చర్యలు చేపడతానని అన్నారు.ఈ సంధర్భంగా ఆయన వెంట పలువురు కార్పొరేటర్లు, నాయకులతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర,టిపిఎస్ నవీన్,ఎఇ లు జమీల్,మీర్,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,వార్డు అధికారులు,మెప్మా సి ఓ శ్వేత,ఆర్పి లు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: రామగౌని రవికుమార్ గౌడ్.

**- మార్చి 10న టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయం ముందు మహాధర్నా.**

**దౌల్తాబాద్ మార్చి 8**

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీవీఏఈ జేఏసీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ రామాగౌని రవికుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. టీవీఏఈ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 10వ తేదీన టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ కార్యాల యం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ విద్యుత్ సంస్థను నమ్ముకుని దాదాపు 20--25 సంవత్సరాలుగా వేలాది మంది కార్మికులు పనిచేస్తు న్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 23,667 మంది కార్మికులను సంస్థలో విలీనం చేసినప్పటికీ, ఇప్పటికీ సమానమైన నిబంధనలు అమలు చేయడం లేదన్నారు. విద్యుత్ సంస్థలో ప్రారంభం నుంచి ఏపీఎస్పీడీపి నిబంధనలు అమలులో ఉండగా, తమకు మాత్రం బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్ల ప్రకారం విధులు కొనసా గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం ఐదేళ్ల తర్వాత గ్రేడ్ మార్పు, ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఎనిమిదేళ్లు గడిచినా ఎలాంటి గ్రేడ్ మార్పులు, ప్రమోషన్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడే ముందు పాదయాత్రలో ప్రస్తుత ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమా ర్క తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికు లను పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ



ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.విద్యుత్ సంస్థలో ఉన్న తొమ్మిది సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పడి ఈ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే రోజు సమ్మె నోటీసు కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

**జేఏసీ ప్రధాన డిమాండ్లు ఇవి:**

విద్యా అర్హతల ఆధారంగా కన్వర్షన్ ఇవ్వాలి

ఆర్టిజన్గా గుర్తించని నాన్ ఆర్టిజన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలి

హనుమాన్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలి

పీస్ రేట్ కార్మికులు, మీటర్ రీడర్లకు జీవో నంబర్ 11 ప్రకారం వేతనాలు ఇవ్వాలి

ఈనెల 10న జరిగే మహాధర్నా కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రామాగౌని రవికుమార్ గౌడ్ కోరారు.

# అతివలకు సత్కారం



**గోదావరిఖని, మార్చి 8 :-**

గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ అధికారి, సిబ్బందిని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారికీ షిల్డ్,గిఫ్ట్ లు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ.రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు అందించడమే లక్ష్యం: తోటకూర వజ్రేష్ యాదవ్



**ప్రజా అక్షరం, మార్చి 8:**

మెడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అర్హులైన ప్రతి పేద కు టుంబానికి సొంత ఇల్లు కల్పిం చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని తెలిపారు. ముఖ్యమంత్రి ఏను ముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో భాగంగా స్థలం ఉన్నా ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం కార్యక్రమాన్ని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని మరిపల్లి గూడా, ఎదులాబాద్ ప్రాంతాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో వేముల మహేష్ గౌడ్, ముత్యాల యాదవ్, కర్రే రాజేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి: వజ్రేష్ యాదవ్

**ప్రజా అక్షరం మార్చ్ 8**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన నివాసంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీ నిలబెట్టుకున్న 4వ వార్డ్ కౌన్సిలర్ బాలకిషన్.





**దుబ్బాక మార్చి 8**
దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ గ్రామం 4వ వార్డులో ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని వార్డ్ కౌన్సిలర్ బాలకిషన్ నిలబెట్టుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని చెల్లాపూర్ గ్రామంలో ఒక బోరు వేయించడంతో పాటు మున్నూరు కాపు సంఘం సమీపంలో మరో బోరు ఏర్పాటు చేయించారు.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించిన బాలకిషన్, గెలుపొందిన అనంతరం వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గ్రామంలో నీటి కొరత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ బోర్లు ఏర్పాటు చేయించడం ద్వారా స్థానికులకు తాగునీటి సౌకర్యం కల్పించారు.మున్నూరు కాపు సంఘం దగ్గర ఏర్పాటు చేసిన బోరు ద్వారా సమీప ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు తాగునీరు సులభంగా అందుబాటులోకి వచ్చింది. అలాగే చెల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మరో బోరు వల్ల పలువురు కుటుంబాలకు నీటి సమస్య కొంతవరకు తగ్గిందని గ్రామస్థులు తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులు చేపడుతున్న కౌన్సిలర్ బాలకిషన్కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని, గ్రామ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతానని ఈ సందర్భంగా కౌన్సిలర్ బాలకిషన్ తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం కృషి కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, రోడ్లు, కాలువలు వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు

## బూరుగుపల్లి, రామాయంపేట 13వ కాల్వ తూము ఎత్తివేత.

- గ్రామాలకు నీటి సరఫరా.



**దౌల్తాబాద్ మార్చి 8**
దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బూరుగుపల్లి నుండి రామంపేట వెళ్లే 13వ కాల్వలో నీటి సరఫరా మెరుగుపర్చేందుకు తూమును రెండు ఫీట్ల మేర పైకి ఎత్తే పనులు చేపట్టారు. సంబంధిత ఇరిగేషన్ డి ఈ నారాయణ తో మాట్లాడి ఈ పనులను పూర్తి చేశారు.ఈ చర్యల వల్ల సోమవారం సాయంత్రం వరకు దొమ్మాట, గాజులపల్లి, జంగపల్లి, అల్మాస్పూర్ గ్రామాలకు కాల్వ నీరు అందనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మెర వెంకటరెడ్డి, ఈదన్నగారి సింహాచలం, కే. కనకయ్య, అక్కమోల్ల స్వామి, లస్కర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



**మార్చి 8:**
మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు 213వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ సంఘం మహిళలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని, అనేక ఉన్నత పదవులను మహిళలు అందుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గణేష్, సంజీవ, మంగ, పోషమ్మ, బుచమ్మతో పాటు అంబేద్కర్ సంఘం నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కేవలం సన్మానాలు కాదు.. పల్లె పడతుల బతుకుల్లో వెలుగులు వికసించాలి



**బొమ్మలరామారం మార్చి 8**
యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా” అని శ్లోకాలు చెప్పడం మాత్రమే కాకుండా మహిళల జీవితాల్లో నిజమైన ఆర్థిక, సామాజిక మార్పులు రావాలని తెలంగాణ మహిళా చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పండుగ ఝాన్సీ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆమె మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. వేదికలపై మహిళలను మహారాణులుగా కొనియాడటం మాత్రమే కాకుండా, వారి జీవితాల్లో వాస్తవమైన అభివృద్ధి కనిపించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు కేవలం శాలువాలు కప్పి, మెమెంటోలు ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని, వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచేందుకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళికను రూపొందించాలని ఆమె డిమాండ్ చేశారు. అవనికి ఆధారమైన ఆడబిడ్డకు అన్ని రంగాల్లో అవకాశాలు నేటికీ అందని ద్రాక్షగా మిగిలిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.శాస్త్ర, సాంకేతిక, సాహిత్య, వాణిజ్య, రాజకీయ రంగాల్లో మహిళలకు పురుషులతో సమానంగా వాటా దక్కాలని ఆమె కోరారు. మహిళలు అబలలు కాదని, సబలలని నిరూపించుకోవాలని అన్నారు.ఈ సంక్షేమ పాలనలో మహిళా శక్తికి తగిన ప్రోత్సాహం అందించాలని కోరుతూ, సమాజంలో నిజమైన మార్పు రావాలంటే స్త్రీ జాతికి సమున్నత స్థానం కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు.అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా కుటుంబ బాధ్యతలు మోస్తూనే సమాన అవకాశాల కోసం పోరాడుతున్న ప్రతి మహిళా మూర్తికి ఆమె వందనాలు సమర్పించారు. మహిళా చైతన్యం వెల్లివిరిసినప్పుడే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి నిజమైన సార్థకత లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామ సర్పంచ్ దొమ్మాట రమాదేవి, మహిళా వార్డు సభ్యులు మహిళాలలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

**దౌల్తాబాద్ మార్చి 8**
దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ కుమారు ని వివాహ వేడుకకు దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజర య్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం: సర్పంచ్ అందే రుక్మిణి రాజిరెడ్డి.

**దౌల్తాబాద్, మార్చి 8**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో మహిళలను ఘనంగా సన్మానించారు కోనాపూర్ గ్రామ సర్పంచ్ అందె రుక్మిణీ రాజిరెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ అందె రుక్మిణీ రాజిరెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టే శక్తి మహిళలదేనని, విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

విలేకరులు కావలెను



తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్లకు ప్రధాన్యత ఇవ్వబడును
వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co